

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శనివారం 16, ఆగస్టు 2025 పేజీలు - 8


# జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

### ఎంతోమంది త్యాగాల ఫలితమే తెలంగాణ

### కాంగ్రెస్ ప్రజా పాలనలో రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మీ, గృహ జ్యోతి పథకాలు

### ఎన్ని సమస్యలు ఎదురైనా ఎస్ఎల్బీసీ సొరంగాన్ని పూర్తి చేస్తా

### పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి







**నల్గొండ జిల్లా బ్యూరో**

79వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా దేశంలో ఎన్నడూ జరగని రీతిలో 2 లక్షల రూపాయల వరకు రైతుల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించింది అన్నారు. పెండింగ్‌లో ఉన్న బ్రాహ్మణ వెల్లముల ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, రిజర్వాయర్ పనులు పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకొని నాలుగు నియోజకవర్గాల్లోని 7 మండలాలు 94 గ్రామాలకు సాగునీరు, 107 గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామన్నారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కింద మూడు లక్షల 61 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఎస్ సి ఆర్ డిండి లిఫ్ట ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం ఇప్పటివరకు 12,454 ఎకరాల భూ సేకరణ జరిగిందన్నారు. దీనికోసం 66 కోట్ల 12 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు నేను చేయని భగీరథ ప్రయత్నం లేదు... ఎవరైనా మంచి చేయాలనుకున్నప్పుడు జరగరానిది జరిగితే సానుభూతితో రెండు మంచి మాటలు చెప్తారు కానీ ప్రాజెక్టును ఆపివేయాలని దృశ్రప్రచారం చేస్తున్నారని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రైతు భరోసా పథకం కింద జిల్లాలో ఒక్కో ఎకరానికి 6000 చొప్పున 5 లక్షల 26వేల 363 మంది రైతులకు 716. 48 లక్షల రూపాయలను జమ చేయడం జరిగిందన్నారు. ఈ రవి సీజన్లో 4927 మంది రైతులకు 50 శాతం సబ్సిడీ పై 2642 క్వింటాళ్ల పచ్చి రొట్టె విత్తనాలు అందించడం జరిగిందని అదేవిధంగా ఇప్పటికే 38, 539 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేయడంతో పాటు 3,66,872. 45 టన్నుల వివిధ ఎరువులను పంపిణీ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని ప్రస్తుతం 4761. 71 టన్నుల యూరియా, 24285. 61 మెట్రిక్ టన్నుల వివిధ ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు. చేయూత పథకంలో తోడుగా నిలిచి ఉతకరాల సాయంగా ఉండాలని లక్ష్యంతో రెండు లక్షల 3775 మంది లబ్ధిదారులకు వృద్ధాప్య, వితంతు, కల్లుగీత, బీడీ, చేనేత కార్మికులకు ఒంటరి మహిళలకు 54 కోట్ల ఆరు లక్షల 29వేల రూపాయల పింఛన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించేలా కులగణన చేశామని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కంకణం కట్టుకున్నామన్నారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా 2లో

# నల్లగొండను ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దుతాం

### - రద్దీగా ఉండే రోడ్లపై పాదాచారుల వంతెన ఎంతో మేలు చేస్తుంది

### - వంతెన పనులకు మంత్రి శంకుస్థాపన - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : నల్గొండను ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. పట్టణంలో రద్దీగా ఉండే రోడ్లపై పాదాచారుల వంతెన ఏర్పాటు చేయడం అందరికీ ఎంతో మేలు చేస్తుందని అన్నారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్‌లో ఉన్న సెయింట్ ఆల్ఫోన్సస్ పాఠశాల వద్ద 8 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పాదాచారుల వంతెన పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సెంట్ ఆల్ఫాన్సెస్ పాఠశాల వద్ద ప్రతిరోజు విద్యా ర్థులతో రద్దీగా ఉంటుందని, ఇక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకుగాను పాదాచారుల వంతెనను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో రహదారులతో పాటు, మురికి కాలువలు, సిసి రోడ్లు వంటివి నిర్మిస్తున్నామని, పట్టణాన్ని ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పాదాచారుల వంతెన వల్ల ట్రాఫిక్ ఇబ్బందు లేకుండా ఉండడమే కాకుండా, ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మంత్రి రాష్ట్రంలో నల్గొండ జిల్లాలో రహదారుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై వివరించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ పాఠశాల ప్రారంభ, ముగింపు సమయంలో ఎక్కువ సందడి నెలకొంటుందని, అప్పుడు ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉందని, పాదాచారుల వంతెన నిర్మించడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. అయితే విద్యార్థులు పోటీపడి రోడ్డును దాటేందుకు ప్రయత్నించవద్దని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లలకు రోడ్డు భద్రతపై తెలియజేయాలని కోరారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ప్రతినిత్యం వెయ్యి నుండి రెండు వేల మంది పిల్లలు ఈ పాఠశాల వద్ద రోడ్డు దాటడం వంటివి చేస్తున్నా రని, ఇది ఎంతో ప్రమాదకరమని గుర్తించి పాదాచారుల వంతెన మంజూ రు చేయడం సంతోషమని అన్నారు. పాదాచారుల వంతెన విద్యార్థులకే కాకుండా, రోడ్డును దాటి వెళ్లే వారికి, ప్రమాదాలు నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


సూర్య విలేకరులు కావలెను

యాదాద్రిభువనగిరి జిల్లాలోని భువనగిరి స్టాఫ్ రిపోర్టర్, భువనగిరి రూరల్, ఆత్మకూర్ (ఎం), చౌటుప్పల్ రూరల్, ఆలేరు, రామన్నపేట, యాదగిరిగుట్ట టౌన్.

సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట స్టాఫర్, సూర్యాపేట టౌన్, పాలకీడు, మద్దిరాల, ఆత్మకూరు (ఎస్), కోదాడ రూరల్, అర్వపల్లి, మఠంపల్లి, తుంగతుర్తి విలేకరులుగా పని చేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబరు

దోసపాటి సత్యనారాయణ

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

# ఉన్నత విద్యకు ప్రాథమిక విద్యే పునాది

## తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రాథమిక విద్య పునాది లాంటిదని విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలని బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదిగి మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే విద్యే ప్రధాన ఆయుధమని తెలిపారు. అనంతరం వాలంటరీ ఉపాధ్యాయ వేతనం కొరకు 50వేల రూపాయలు విరాళంగా ప్రకటించారు. గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి ఆండ్రాయిడ్ మోడల్ టీవీ పాఠశాలకు తన సొంత నిధులతో అందిస్తానని తెలిపారు. ఇడం స్వరూప సేవా సంస్థ వ్యవస్థాపకులు ఇడెం శ్రీనివాస్ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు టై,బెల్టులు బహుకరించారు. తూడి మురళీధర్ విద్యార్థినీ విద్యార్థులకు పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ వర్గం, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నారన్నారు. జిల్లాలో 2లక్షల 40 వేల 833 మంది వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు 26 32 కోట్ల రూపాయల సబ్సిడీతో 24 గంటల ఉచిత విద్యుత్ను అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఎలాంటి విద్యుత్ సమస్య లేకుండా ఉండేందుకు కోట్ల రూపాయలతో 40 విద్యుత్ ఉప కేంద్రాలను మంజూరు చేసుకున్నామని అందులో 9 విద్యుత్ కేంద్రాలను పూర్తి చేసుకొని వినియోగం లోకి తేవడంతోపాటు ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ మూడు యూనిట్ల పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించి జీవన ప్రమాణాలు పెంచేందుకు వైద్యులు కృషి చేస్తున్నారని అందులో భాగంగానే మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ ఏరియా హాస్పిటల్స్ మర్రిగూడ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు దీని ద్వారా కిడ్నీ రోగులకు డయాలసిస్ సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి వెల్లడించారు. యువతకు ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా జిల్లాలో వివిధ బహుళ, స్థానిక ప్రైవేట్ సంస్థల సహకారంతో 119 జాబు మేళ నిర్వహించి 1150 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినటువెల్లడించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా సిసి రోడ్లు, డ్రైనేజ్, రహదారుల నిర్మాణం, బ్రిడ్జి పనులు, భవన నిర్మాణాలు రోడ్ల మరమ్మతులకు 353. 57 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 2418 పరులు మంజూరి ఐ ఇప్పటివరకు 830 పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. నల్గొండ పట్టణంలోని లతీఫ్ షాప్ గుట్ట బ్రహ్మంగారి మఠం శివాలయం గుట్ట ఘాట్ రోడ్డు నిర్మాణానికి రూ. 140 కోట్లు మంజూరై పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. 36 కోట్ల రూపాయల వ్యయంతో ఎన్‌ఎసి బిల్డింగుకు 10 కోట్ల రూపాయలు మంజూరై పనులు ప్రగతిలో ఉన్నాయని జిల్లాను అన్ని రంగాలలో ముందు ఉంచేందుకు కృషి చేస్తానని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపమని అందుకు పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన అందరి మన్ననలు పొందే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు, కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, శాసనసభ్యులు వేముల వీరేశం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎంఎ ఆఫీస్ ఖాన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, జిల్లా రెవెన్యూ అదన కలెక్టర్ జే.శ్రీనివాస్, అదనపు ఎస్పీ రమేష్, ఏసీ పి మౌనిక, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వాతంత్ర సమరయోధులు తదితరులు హాజరయ్యారు.

# పేకాట స్థావరాల పై పోలీసులు మెరుపు దాడులు

## చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం వింజమూరు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న సమాచారంతో ఎస్ఐ తన సిబ్బందితో కలిసి దాడి చేయగా నలుగురు వ్యక్తులు పట్టుబడినారు. ఇద్దరు వ్యక్తులు పారిపోయినట్లు ఎస్సై తెలిపారు. నలుగురు వ్యక్తుల దగ్గర నుండి మూడు మోటార్ సైకిల్ 5 సెల్ ఫోన్లు 2500 నగదు స్వాధీనం చేసుకొని అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

# యాదగిరి నరసన్న సేవలో మంత్రి కొండ సురేఖ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని శుక్రవారం దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ, విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ చింతపండు నవీన్‌తో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకముందు ఆలయ అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. గర్భలయంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి దర్శించుకొని మూల వర్యులకు మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ముఖమండపంలో ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా స్వామివారి ప్రసాదం ఆలయ ఈఓ వెంకట్రావు, స్వామివారి చిత్రా పటాన్ని ఆలయ ట్రస్ట్ చేర్మెన్ అందజేశారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో యాదగిరి ఆధ్యాత్మిక మాసపత్రికను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీతో కలసి ప్రారంభించి ఆలయ క్యాంప్ కార్యాలయంలో ఈ-ఆఫీస్ ను మంత్రి కొండ సురేఖ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పెన్‌పహాడ్ మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ధనియాకుల వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా చెరుకుపల్లి నాగేశ్వరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మండల విలేకరులు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో నూతన ప్రెస్‌క్లబ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల నూతన ప్రెస్‌క్లబ్ కమిటీ అధ్యక్షుడిగా ధనియాకుల వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడిగా వగ్గు సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా చెరువుపల్లి నాగేశ్వరావు, ఉపాధ్యక్షుడిగా బొల్లికొండ వీరస్వామి, కోశాధికారిగా నీలకంఠం జయరాం, సహాయ కార్యదర్శిగా మీసాల నాగయ్య, సంయుక్త కార్యదర్శిగా షేక్ సయ్యద్, గౌరవ సలహాదారులుగా చలిగంటి పుల్లయ్య,చట్టు వెంకటేశ్వర్లు, కోడిదల రాజ బాబు, నల్లగంతుల సైదులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పాలకూరి రవి, చవగాని నాగరాజు, తుమ్మ కొమ్మ సంజయ్, కీర్తి ఎలమంచయ్య, హరికృష్ణ, నన్నెపంగ నవీన్, కట్టెల విజయ్ కుమార్, కత్తి ఉపేందర్, మామిడి సైదులు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# మోడీ, గడ్కరి చిత్రపటాలకు పాలాభిషేకం



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్‌లో సెయింట్ ఆల్ఫోన్స్ స్కూల్ ముందు నూతనంగా నిర్మిస్తున్న ఫుట్ ఓవర్ బిడ్జ్ కు కేంద్ర ప్రభుత్వ హైవే నిధులు ద్వారా 8 కోట్ల రూపాయలు కేటాయించిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి నితిన్ ఘడ్కరి చిత్ర పటాలకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తున్న ప్రాంతంలో జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, గోలి మధుసూదన్ రెడ్డి, పిల్లి రామ రాజు యాదవ్, పోతే పాక సాంబయ్య, లింగస్వామి, పాలకూరి రవి, కంకణాల నాగిరెడ్డి, గడ్డం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

## రాగిరెడ్డి వీరారెడ్డి ఆశయాలను సాధించాలి

## వర్ధంతి సభలో జూలకంటి రంగారెడ్డి




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : దేశంలో అంతరం లేని సమాజం స్థాపన కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరో మారు ప్రజా ఉద్యమాలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలంలోని రాయినిపాలెం గ్రామంలో రాగిరెడ్డి వీరారెడ్డి 44వ వర్ధంతి నిర్వహించారు. ముందుగా పట్టణంలోని సిపిఎం ఆఫీస్ నుండి హౌసింగ్ బోర్డ్, ఈదులగూడెం రామ్ నగర్ బంధం, అవంతిపురం ఆలగడప గ్రామాల మీదుగా రాయినిపాలెం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఉన్న వీరారెడ్డి స్థూపానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు భూ పంపిణీ చేయాలని రాగిరెడ్డి వీరారెడ్డి రాజీలేని పోరాటాలు చేశారని భూస్వామ్యులు వీరారెడ్డి ఉద్యమాలను తట్టుకోలేక వీరారెడ్డిని దారుణంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సిపిఎం పార్టీ నిర్మాణం కోసం వీరారెడ్డి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. నిత్యం పేద ప్రజల సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు సాగించాలని ఆయన ఇచ్చిన ఉద్యమ స్ఫూర్తితో భవిష్యత్తులో బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కింద రాష్ట్ర ప్రభుత్వంలో అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజల్లో మతం విద్వేషాలు చెల్లరేగిపోతున్నాయని, ప్రధానంగా ధనిక పేదల మధ్య అంతరం పెరిగి పేద ప్రజలు మరింతగా పేదరికంలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, మండల కార్యదర్శి రవి నాయక్, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, పోలబోయిన వరలక్ష్మి, రొండి శ్రీనివాస్, తిరుపతి రామ్మూర్తి, నాయకులు ఊర్మిళ, గోవర్ధనా, అరుణ, కందుకూరి రమేష్ పిల్లుట్ల సైదులు గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోన్ రెడ్డి వెంకట్రెడ్డి, కరిమున్నిసా బేగం, క్రిష్ణయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం గా నిలిచిందని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఉద్ఘాటించారు. రైతన్నను రాజును చేయాలన్న కేసీఆర్ తపన కాంగ్రెస్ పాలనలో పక్కదారి పట్టిందని విమర్శించారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నో కులాలు, ఎన్నో మతాలు, ఎన్నో భాషలు, ఎన్నో రాష్ట్రాలు కలిగి ఉన్న వైవిధ్య భారతానికి స్వాతంత్రం సిద్ధించి79 ఏండ్లు అయిందన్నారు. మన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం బలిపీఠం ఎక్కిన వేలాది మంది త్యాగదనులకు ఆనాటి నాయకత్వానికి వినమ్ర పూర్వక శ్రద్ధాంజలి తెలిపారు. 14 రాష్ట్రాలతో మొదలైన స్వతంత్ర భారతదేశ ప్రయాణం ఇవాళ 28 రాష్ట్రాల వైవిధ్య భారతంగా విలసిల్లుతుందన్నారు. అతి చిన్న వయసు కలిగిన తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ పాలనలో మొత్తం భారతదేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గాంధీ, నెహ్రూ, అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ పోరాటం జరిపి రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం ,తలసరి ఆదాయం, వ్యవసాయ విస్తరణలో అద్భుత విజయాలను సాధించి జై జవాన్ జై కిసాన్ అనే నినాదాన్ని కేసీఆర్ నాయకత్వం నిజం చేసిందన్నారు. ఎక్కడో 14వ స్థానంలో ఉన్న తెలంగాణ 10 ఏండ్లలోనే పంజాబ్, హర్యానా రాష్ట్రాలను వెనక్కి నెట్టి ధాన్యం ఉత్పత్తిలో అగ్రభాగాన చేరడానికి రైతును రాజునే చేయాలన్న కేసీఆర్ సంకల్పమే కారణమని తెలిపారు.ఐటీ రంగం, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి, పల్లె ప్రగతి, పేదవారికి సంక్షేమ కార్యక్రమాలు ఇలా ఏ రంగం తీసుకున్న పదేండ్లలో భారత దేశానికే లైట్ హౌజ్‌లాగా తెలంగాణ నిలబడ్డదన్నారు. 20 నెలల కాంగ్రెస్ పాలన చూస్తుంటే బాధ కలుగుతుందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం వేళ యూరియా కోసం రైతులు చాంతాడంత లైన్లలో చెప్పులు పెట్టి క్యూ కడుతున్నారని ఆరోపించారు. మళ్ళీ ఆనాటి పాత కాంగ్రెస్ రోజులను రేవంత్ రెడ్డి తీసుకొచ్చిందు. స్వాతంత్ర్యం అంటే సొంతంగా పరిపాలించుకోవడమే కాదు ఆత్మగౌరవంతో బతకడం కాదని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో పదేండ్ల పాటు ఆత్మగౌరవంతోనే బతికాం. కానీ ఇవాళ మళ్లీ ఢిల్లీ పాలన తెలంగాణ ప్రజల నెత్తి మీద రుద్దపడింది. ఢిల్లీ కిరాయి పాలన మొదలైంది ఢిల్లీ పార్టీల పెత్తనం తెలంగాణలో నడుస్తున్నదని విమర్శించారు. 51 సార్లు ఢిల్లీకి ముఖ్యమంత్రి అప్ అండ్ డౌన్ చేశారు. ప్రతి చిన్న పనికి కూడా ఢిల్లీ వైపే చూడాల్సిన దుస్థితి ఇవాళ తెలంగాణలో నెలకొందన్నారు. తెలంగాణ మళ్లీ బానిసత్వంలోకి పోయింది. తన స్వాతంత్రాన్ని, స్వేచ్ఛను కోల్పోయిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ప్రజా సంక్షేమంలో, వ్యవసాయంలో వెనుకబడ్డది. ఐటీ, పరిశ్రమలు తరలిపోతున్నాయి దానికి ఢిల్లీ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలే కారణమని అన్నారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని పెద్దలు జయశంకర్ సార్ వేలసార్లు చెప్పారు. సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలి. ఆత్మగౌరవంతో బతకాలి. పేదలు ఆర్థిక స్వాలంబన సాధించాలని జయశంకర్ సార్ చెప్పేవారు. ఇవన్నీ జరగాలంటే కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని భాస్కర్ రావు తెలిపారు. కార్యక్రమంలో టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థ, నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మోసిన్ అలీ, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, అన్నభీమోజు నాగార్జున చారి,జొన్నలగడ్డ రంగా రెడ్డి, మగ్దూమ్ పాషా, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, వార్డు ఇంచార్జ్‌లు, అన్ని విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు, మహిళలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

***హాలియా :*** హాలియా కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జాతీయ జెండా పతాక ఆవిష్కరణ మహోత్సవము మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి, మహాత్మా గాంధీ, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం కుందూరు వెంకట్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మలిగిరెడ్డి



లింగారెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మోహినుద్దీన్, తక్కెళ్ళపల్లి సైదులు, పొదిల కృష్ణ, నామిని సుధాకర్, కృష్ణారెడ్డి, చెరుకుపల్లి ముత్యాలు, నకరేకంటి సైదులు మాదిగ, యేసు రాజు, ప్రసాద్ నాయక్, అన్వర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రంజిత్, యాదగిరి రెడ్డి, కొంగరి రమణయ్య, సింగారపు నాగేష్, శేఖర్ రెడ్డి, పోలే మధు, హనుమంత రావు, పాషా, కిషోర్, నామ లింగయ్య, పానుగంటి కోటయ్య, కొండల్, శ్రీహరి, నాగరాజు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

***హాలియా :*** టైమ్ స్కూల్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆగస్టు 15న



దేశభక్తి జ్వాలల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్లు మందా నరేంద్ర రెడ్డి, కోటి రెడ్డి, ప్రిన్సిపల్ వర్షా మేడం నేతృత్వం వహించగా, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలు చేసి దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రధాన అతిథులు విద్యార్థులకు దేశ సేవా భావం, క్రమశిక్షణ, ఐక్యత ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో 200 మీటర్ల పొడవైన జాతీయ పతాకాన్ని పట్టుకుని విద్యార్థులు పుర వీధులలో శోభాయాత్రగా ప్రదర్శించారు. ఈ ప్రదర్శన స్థానిక ప్రజలను ఆకట్టుకుని, స్వాతంత్ర్య స్ఫూర్తిని మరింత ఉట్టిపడేలా చేసింది. దేశభక్తి గీతాలు, విద్యార్థుల ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకకు విశేష ఆకర్షణగా నిలిచాయి.

***చింతపల్లి :*** చింతపల్లి సాయి సన్నిధిలో పంద్రాగస్టు సందర్భంగా జండావిష్కరణ



చేశారు. అనంతరం సాయి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. సాయి సన్నిధిలో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో జరుపుకునే లక్ష గాజుల పూజా కార్యక్రమం నాలుగో శుక్రవారం సందర్భంగా నిర్వహించారు. ఉదయం నుండి శ్రీ సౌభాగ్య లక్ష్మి మహోత్సవ సమావ్వానం, సుహాసిని పూజ, సామూహిక కుంకు మార్చన కార్యక్రమాలు శ్రీ మోల్లూరి నవీన్ శర్మ (శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి పావని ధనంజయ దంపతులు, కమిటీ సభ్యులు కే.వెంకటయ్య, పుల్లారెడ్డి, కృష్ణయ్య, శ్రీను, వివిధ గ్రామాల ప్రజలు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.



***నేరడుగొమ్ము :*** నేరడుగొమ్ము మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెండావి ష్కరణ అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎంతో మంది త్యాగ ధనుల శ్రమ ఫలితమే మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యం అని అన్నారు. ఉపాధ్యా యులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం మనం సాధించుకున్న జన్మ హక్కని అన్నారు. ప్రిన్సిపాల్ కొర్ర శిరీష మాట్లాడుతూ విద్య ద్వారనే మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని, మనం సమాజంలో పేరు ప్రతిష్టలు పొందచ్చున్నారు. మంచి నడవడికను కలిగి మన యొక్క ఆదర్శ పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు.అండర్-15 వాలీ బాల్ స్కూల్ గేమ్స్ వరల్డ్ కప్ కొరకు సెలెక్ట్ అయిన పదవ తరగతి విద్యార్థులు ప్రసాద్, అభిజిత్‌లను ప్రిన్సిపాల్, పిఈటి, ఉపాధ్యాయులు, అందరు అభినందించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. నిర్వహించిన క్రీడలకు బహుమతుల ప్రధానం చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొర్ర శిరీష,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పులికంటి అరుణ సుధాకర్, మాజీ ఎంపీటీసీ గిరి యాదయ్య, ఉపాధ్యా యిని, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యువ నాయకులు, హాస్టల్ సిబ్బంది, బోధనేతర సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





***కోదాడ :*** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కోదాడలో శుక్రవారం వాడవాడల ప్రజలు ఘనంగా నిర్వహించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా మువ్వన్నెల జెండా మురిసిపోయింది. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి క్యాంపు కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, ఆర్డిఓ తాసిల్దార్ కార్యాలయాలలో,మహిళా మండలిలో, మున్సిపల్ కార్యాలయంలో, గాంధీ పార్క్‌లో, గ్రంథాలయంలో, అదేవిధంగా శ్రీమన్నారాయణ కాలనీ సాయి నేహ నిలయం వద్ద జయవరపు పరమేశ్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఎగరవేశారు. అదేవిధంగా కోర్టులో సీనియర్ న్యాయమూర్తి జెండా ఎగరవేగా జూనియర్ న్యాయమూర్తులు, బారసోసియేషన్ అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారా యణ రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో, పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో, సత్యమేవ జయతే సంస్థ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పట్టణ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు,మాజీ కౌన్సిలర్లు,అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో,టిడిపి కార్యాలయంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొని జాతీయ జెండా ఎగరవేశారు.

***హాలియా :*** 15 ఆగస్టు 2025 హాలియా తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాలియా పట్టణ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పట్టణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటగా ఎమ్మార్వో కార్యాలయ ప్రాంగణంలో ఎమ్మార్వో శాంతి లాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ దేశభక్తి గీతాలు ఆలపించడంతో పాటు, స్వాతం త్ర్య సంగ్రామ యోధులను స్మరించుకుంటూ నివాళులర్పించారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నెరవేర్చాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో డిటి రఘు, పిట్టల నరసింహ, అర్జున్ రెడ్డి, జయమ్మ, అనిల్ కుమార్, వెంకటేశ్వర్లు, రవి నాయక్, రికార్డ్ అసిస్టెంట్ క్రాంతి, సతీష్, వీఆర్వో బూర్గు రమేష్, సిబ్బంది సైదులు, గోవిందమ్మ, జి సైదులు తదితరులు పాల్గొన్నారు.

***చింతపల్లి :*** చింతపల్లి మండలం మాల్ విటి నగర్ లోని రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అకాడమిక్ డైరెక్టర్ కాజ నవాజ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలువురుని డైరెక్టర్ కాజ నవాజ్, ప్రిన్సిపాల్ వీరేశం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, శంకర్, సత్యనారాయణ, రమేష్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

***చండూర్ :*** స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీదేవి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బండారు యాదగిరి, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చంద్రశేఖర్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మల్లేశం, ఏవో కార్యాలయంలో ఏవో చంద్రిక, ఎం ఈ ఓ కార్యాలయం వద్ద ఎంఈఓ సుధాకర్ రెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్లో, సిఐ ఆదిరెడ్డి, ఎస్సై వెంకన్న గౌడ్, గ్రంథాలయంలో యుగేందర్, సన్ షైన్ స్కూల్లో కరెస్పాండెంట్ కోడి వెంకన్న, గాంధీజీ విద్యాసంస్థల్లో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, స్కూల్ కరెస్పాండెంట్ కోడి శ్రీనివాసులు, గీత విద్యాలయంలో పోలోజు నరసింహ చారి, ప్రైవేట్ సంస్థలో, స్వచ్ఛంద సంస్థల్లో, జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



***చండూరు :*** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బిజెపి కార్యాలయం ముందు మున్సిపల్ పార్టీ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే నేడు స్వతంత్ర భారతమని అమరవీరులను స్మరించుకున్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీ అన్ని రంగాలలో భారత్ అగ్రగామిగా వెలుగొందడానికి కృషి చేస్తున్నారని, దేశం కోసం ప్రాణాలర్పించిన ఎందరో మహానుభావుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు దేశసేవలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, జిల్లా పార్టీ నాయకులు సముద్రాల వెంకటేశం, అన్నెపర్తి యాదగిరి, రావిరాల శ్రీను, సామ వెంకట్ రెడ్డి, తిరందాసు శ్రీను, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, యువమోర్చ జిల్లా నాయకులు మాదగోని స్వామి, మన్నెం ప్రవీణ్, దోటి శివ, ఉపాధ్యక్షులు కోమటి ఓంకారం, పల్లెగోని చంద్రమౌళి, కోశాధికారి మంచుకొండ సాగర్, బూత్ అధ్యక్షులు బోయపెల్లి కిరణ్, చిట్టిపోలు వెంకటేశం, గన్నవరం నాగరాజు, యువమోర్చ మున్సిపల్ నాయకులు భూతరాజు రామకృష్ణ, తాడిశెట్టి సాయి, గంజి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను రాజకీయాలకు అతీతంగా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తా

## రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి





సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లాను రాజకీయాలకు అతీతంగా సర్వతోముఖాభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్‌పి కె నరసింహతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పోలీసులచే గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జాతీయ గీతాలాపన, తెలంగాణ రాష్ట్రీయ గీతాలాపన ఆలపించారు. తదుపరి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని అహింసే అస్త్రంగా మహాసంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసిందన్నారు. మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచిన మనం, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో దేశ అంతర్గత శత్రువులైన పేదరికం, అసమానతలు, అస్పృశ్యత, అంటరానితనంపై పోరాటానికి నాంది పలికామని గుర్తు చేశారు. మనం సాధించుకున్న స్వాతంత్ర్యానికి అర్థం, పరమార్థం చేకూర్చే ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నామన్నారు. ఈ పవిత్రమైన రోజున ఆ త్యాగధనులకు మనస్ఫూర్తిగా జోహార్లు అర్పిస్తూ, అట్టి మహనీయుల స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో నడుస్తూ, గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేయడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం మన జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పథకాల ప్రగతిని వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 3 కోట్ల 48లక్షల మంది మహిళా ప్రయాణికులు ఉచిత ప్రయాణాన్ని పొంది రూ.191కోట్ల 78లక్షల మొత్తాన్ని ఆదా చేసుకోవడం జరిగిందన్నారు. రూ.500కు గ్యాస్, సన్నవరిపై రూ.500 బోనస్, రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, రేషన్‌కార్డులు, వరి ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ ద్వారా రైతుబరోసా పథకం, రైతు రుణమాఫీ పథకం, రైతు భీమా పథకం, ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ ద్వారా ఆయిల్‌ఫామ్ సాగు, తదితర అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు...**

అనంతరం టిజిఎస్ ఆర్‌డబ్లుఎస్, వైష్ణవి పాఠశాల, బాలభవన్, జడ్‌పిహెచ్‌ఎస్ చివ్వెంల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను మంత్రి విక్షించి ప్రతి ఒక్కరితో ఫోటోలు దిగి విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు, జడ్‌పి సిఈఓ వివి అప్పారావు, ఆర్‌డిఓ వేణుమాధవ్, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు అందచేత

గరిడేపల్లి,మేజర్‌న్యూస్: మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతిలో మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మాజీ గ్రామ సర్పంచ్ కీత రామారావుజ్యోతి మొదటి స్థానం సాధించిన ఆవుల పావనికి రూ.5 వేల నగదు అందచేశారు. రెండు,మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులైన తబిడబోయిన త్రివేణి, పిడమర్తి వివే క్‌కు కీత రామారావు జ్యోతి రూ.10వేలు, పిఏసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ రూ.6వేలు నగదు అందచేశారు. ఈ సందర్భంగా కీత రామారావు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కొరకు తాను ముందుకు వచ్చి తనకు తోచిన సహాయం చేశానన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సువర్ణ, ఎస్‌ఎంసీ చైర్మన్ బాధ రత్తమ్మ, గ్రామపెద్దలు వీర రాఘవయ్య, మామిడి వెంకటేశ్వర్లు,కీత నాగరాజు, సోమయ్య, నరసయ్య, పిడమర్తి ప్రశాంతి, నరేష్, అంజయ్య, సైదులు పాల్గొన్నారు.

# పులిచింతల ప్రాజెక్టు సందర్శనకు భారీగా వచ్చిన పర్యాటకులు

చింతలపాలెం,మేజర్‌న్యూస్: ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణానదికి భారీగా నీరు చేరడంతో నాగార్జునసాగర్ సాగర్ గేట్లు ఎత్తడంతో మండలంలో ఉన్న పులిచింతల ప్రాజెక్టుకు వరదనీటి ప్రవాహం పెరగ డంతో పులిచింతల ప్రాజెక్టు అధికారులు 6 గేట్లు ఎత్తి నీటిని కిందకు వదలారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం పులిచింతల ప్రాజెక్టులోని ప్రకృతి అందాలను చూసేందుకు తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలకు చెందిన పర్యాటకులు, విద్యార్థులు తరలివచ్చి ప్రకృతి అందాలను తిలకించి ఉల్లాసంగా గడిపారు.

# మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్ఐ



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్టేషన్ నందు నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన బండి మోహన్‌బాబు శుక్రవారం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందచేశారు.

# జోరుగా పొంగుతున్న ప్రాజేక్టు



డిండి, మేజర్‌న్యూస్ ; డిండి ప్రాజేక్టు పై భాగంలో వర్షాలు అదికంగా కురువడంతో పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి డిండి ప్రాజేక్టు రెండవ రోజు సైతం జోరుగా పొంగి పొర్లుతుంది. శుక్రవారం డిండి మండల కేంద్రంలో అంగడి కావడం ఒకెత్తు, ప్రాజేక్టు పొంగడం మరో ఎత్తు కావడంతో ప్రజలు , రైతులు పెద్ద ఎత్తున తరలి రావడంతో డిండి ప్రాజేక్టు సందర్శకులతో కిటకిటలాడుతుంది. పెద్ద ఎత్తున సందడిగా మారిందని చేప్పక తప్పదు. ముఖ్యంగా వరుసగా మూడు రోజులు సేలవులు రావడంతో హైద్రాబాద్ నుండి శ్రీశైలం వెల్లేవారు మార్గ మద్యలోని డిండిని తిలకించడం ,కొంతసేపు ఆగడంలో అక్కడ జర్గుతున్న చేపల వ్యాపారం జోరుగా సాగడం జర్గుతుంది. అక్కడికి వచ్చిన సందర్శకులు తప్పకుండా డిండి చేపలను రుచిచూడడంతో అనేక మంది ఆ వ్యాపారంలో అడుగిడడం జర్గుతుంది. శుక్రవారం సాయంత్రం ప్రాజేక్టు వద్ద ఇసుక వేసిన రాలనంత మంది అంటామే... ఆలాగే వుంది. ప్రాజేక్టు నిండి పొర్లడంతో ప్రాజేక్టు క్రింది రైతులు పెద్ద ఎత్తున ఆనందోత్సవాలతో ఉత్సవాలు జరుపుతున్నారని , ఇది ఇలానే మరి కోన్ని రోజులు సాగే విదంగా వుందని అంటున్నారు. ప్రాజేక్టు వద్ద ఏ లాంటి అవాంచనీయ సంఘటనలు జర్గకుండా అటు పోసీస్ వ్యవస్త, ఇటు ఇరిగేషన్ వ్యవస్తలు తగిన ఎర్పాటు చేశారు. యస్.ఐ. బాకృష్ణ, ఇరిగేషన్ ఎఇలు, సిబ్బంది పర్యవేక్షించడం జరుగ్తుంది.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యం

## లయన్స్ క్లబ్ అద్యక్షుడు లయన్ నారబోయిన రవి ముదిరాజ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యం అని లయన్స్ క్లబ్ అద్యక్షుడు లయన్ నారబోయిన రవి ముదిరాజ్ అన్నారు. శుక్రవారం లయన్స్ క్లబ్ మునుగోడు ఆధ్వర్యంలో మునుగోడు మండలంలోని నిరుపేద విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు లయన్స్ క్లబ్ మునుగోడు అండగా ఉంటుంది అన్నారు. దూరం ప్రాంతం ఉన్న విద్యార్థులు ఉన్నత విద్యలో ముందుకు సాగడానికి ఈ సైకిళ్లు ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం లైన్స్ క్లబ్ సభ్యులతో కలిసి మొత్తం 8 మంది విద్యార్థులకు సైకిళ్లను అందజేశారు.నిరుపేద విద్యార్థులకు సైకిళ్లను అందజేసి విద్యార్థులకు మరింత ప్రోత్సహించిన లయన్స్ క్లబ్ సభ్యులను గ్రామస్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ లయన్ పాలకూరి నర్సింహా, ట్రెజరర్ లయన్ మిర్యాల వెంకటేశం, 1వ వైస్ ప్రెసిడెంట్ మిర్యాల వెంకటేశ్వర్లు, 2వ వైస్ ప్రెసిడెంట్ అనంత స్వామి గౌడ్, సభ్యులు లయన్ మిర్యాల శ్రీనివాస్, లయన్ నారబోయిన సుధాకర్, లయన్ కుమార స్వామి, లయన్ మిర్యాల మధుకర్, లయన్ కొంగరి కృపానందం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, ఉపాధ్యాయులు సత్తిరెడ్డి, అంబటి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వనభోజనాల కార్యక్రమం



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండలంలోని పొనుగోడు, గడ్డిపల్లి గ్రామాలలో శుక్రవారం వనభోజనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రకృతి అందాల మధ్య, కుటుంబ సభ్యులు, మిత్రులతో క లిసి సంప్రదాయ బట్టల్లో ఆనందోత్సవాలతో వనభోజనాల్లో పాల్గొన్నారు. ప్రభ బండ్లతో, మేళతాళాలతో, కోలాట ప్రదర్శనతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి గ్రామదేవతల వద్ద తత్యేక పూజలు నిర్వహించారు. రైతులు తమ తమ పంట పొలాల వద్ద బంధుమిత్రులతో వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులు మీడియా మిత్రులు

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి మేజర్ న్యూస్ : ప్రజలకు ప్రభుత్వాలకు వారధులుగా మీడియా మిత్రులు పని చేస్తున్నారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. తిరుమలగిరి టియుడబ్ల్యూజె హెచ్-143 యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మందుల సామెల్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజా ప్రభుత్వానికి సహకరిస్తున్న మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎల్సోజు చామంతి నరేష్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిడి సుధీర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సురుగురు శ్రీనివాస్, మండల అధ్యక్షులు సుంకరి సుధీర్, ప్రధాన కార్యదర్శి కొమ్ము భాస్కర్, తుంగతుర్తి మీడియా ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య, సీనియర్ జర్నలిస్టు వడ్లకొండ గంగాధర్, వర్రె గంగాధర్, ఎల్సోజు నరేష్, సుంకరి జనార్ధన్, జుమ్మిలాల్, వీరేష్, రాములు, ఫజల్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘణంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





డిండి, మేజర్‌న్యూస్ ; 79వ స్వాతంత్ర వేడుల సందర్భంగా శుక్రవారం మండల పరదిలోని ప్రభుత్వ, ప్రవేటు సంస్తలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎమ్‌పిడిఓ కార్యాలయంలో ఎమ్‌పిడిఓ వెంకన్న, పోలీస్ స్టేషన్‌లో యస్.ఐ. బాలకృష్ణ, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు వెంకటేశ్వర్ రావు, సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, బిఆర్ యస్ కార్యాలయం వద్ద టౌన్ అధ్యక్షులు గిరమోని శ్రీనివాస్, బాజాపా వద్ద ఎటి కృష్ణ, గ్రామ పంచాయితి వద్ద గ్రామ కార్యదర్శి జంగయ్య, స్పోర్ట్స్ క్లబ్ వద్ద అధ్యక్షులు శ్రీనివాసులు ,ప్రభుత్వ ఐటిఐ వద్ద ప్రిన్సిపాల్ రాదాకృష్ణ, చైతన్య యూత్ వద్ద అధ్యక్షులు వెంకటయ్య, మైనార్టి యూత్ వద్ద అధ్యక్షులు ఉమ్మర్, అంబేద్కర్ వద్ద అధ్యక్షులు శైలేష్, హనుమాన్ భవణ నిర్మాణ కార్మిక సంఘం వద్ద అధ్యక్షులు సాయిలు, యాదవ సంఘం వద్ద అధ్యక్షులు మల్లయ్య, ఎమ్ఆర్‌సి వద్ద మండల విద్యాధికారి గొప్యానాయక్, మండల ఆరోగ్య సంస్త వద్ద మండల వైద్యాధికారి డాక్టర్ శైలి, మండల పశువైద్యశాల వద్ద డాక్టర్ వెంకటేశ్, తదితరులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంస్తల సిబ్బంది, స్తానిక ప్రజా ప్రతినిదులు ఆయా పార్టీల నాయకులు, వెంకటేవర్ రావు. బుచ్చిరెడ్డి, కనాకాచారి,మైనోద్దిన్, గుర్రం రాములు, ఎటి కృష్ణ, మేకల కాశన్న, గిరమెని శ్రీనివాసులు, వెంకటయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.



**మర్రిగూడ :** 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు జాతీయ త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు. మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మువ్వన్నెల జెండాను మాజీ ఎంపిటిసి వెంకటం పేట బాలయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్రావు, మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు మహేశ్వరం సతీష్, ఈద రాములు, జమ్ముల వెంకటేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పొనుగోడు శేఖర్, పల్లె మల్లేష్, వంపు వెంకట్, గ్యార యాదయ్య, గంట మల్లేష్, మాజీ సర్పంచ్‌లు మారనేని లుదయ్య, మాడెం వెంకటయ్య, దండేటికార్ అంజయ్య, జంగిలి రవి, ఐతపాక జంగయ్య, వెన్నమళ్ళ నర్సింహా, హాజరయ్యారు.





**గుర్రంపోడ్ :** గుర్రంపోడ్ మండల కేంద్రంలోని లిటిల్ ఛాంపియన్స్ స్కూల్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించు కొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. వివిధ జాతీయ నాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండంట్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగఫలం ఈ రోజు మనం అనుభ విస్తున్న స్వాతంత్ర్యం అని అన్నారు. రేపటి భారత దేశ బవిష్యత్తు నేటి బాలల మీద ఆధారపడి ఉంది కావున పిల్లలందరూ క్రమశిక్షణ, విలు వలతో కూడిన విద్యను అభ్యసిస్తూ దేశ భక్తిని అలవరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, నిర్వాహకులు రొండి వెంకన్న, అతిధి శ్రీ జాల యాదయ్య, ఉపాధ్యాయులు కదారి స్వామి, బండారు ఉపేందర్, నవీన్, నరేష్, పిల్లి పరిమళ, చంద్రకళ, రమాదేవి జిన్ని, సుబ్బి, జ్యోత్స్న, అఖిల, హసీనా, సోనాలి, జ్యోతి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మర్రిగూడ రెవెన్యూ



కార్యాలయంలో తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగరవేశారు. స్వాతంతోద్యమంలో అసువులు బాసిన అమరవీరులను స్మరించుకున్నారు. వారి త్యాగఫలం వల్లే భారతదేశానికి స్వాతంత్రం 1947లో వచ్చిందని తాసిల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. 79 సంవత్సరాల స్వతంత్ర భారతంలో దేశ ప్రగతి ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందని ఆయన తెలిపారు. ప్రపంచ దేశాల రాజ్యాంగం కంటే భారతదేశ రాజ్యాంగం అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా కీర్తించబడుతుందని ఆయన కొనియాడారు. మండల ప్రజలకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మునయ్య, పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు, స్థానిక ఎస్సై మునగాల కృష్ణారెడ్డి, ఎమ్మార్సీ భవనం వద్ద ఎంఈఓ బిట్టు శ్రీనివాస్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో సాహస్, మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిగూడలో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు. ప్రథమ నగదు బహుమతి దాత సురిగి శరన్ గిరి గౌడ్ 5000, ద్వితీయ నగదు బహుమతి దాత గుమ్మకొండ సిద్దు రెడ్డి 3000, తృతీయ నగదు బహుమతి దాత శ్రావణ్ కుమార్ 2000 విద్యార్థులకు అందజేశారు. అంతేకాకుండా వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతోపాటు షీల్డ్ రాంజీ నాయక్, గోట్టిముక్కుల ప్రకాష్, మిర్యాల రంజిత్ కుమార్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు కల శ్రీనివాస్, ఉపాధ్యాయులు మాస బాలరాజు, రేవతి, హైమావతి, కృష్ణయ్య, శ్రీ రమణ, సుమన, వేదవతి పాల్గొన్నారు.





**గుర్రంపోడ్ :** గుర్రంపోడ్ మండల కేంద్రములోని మోడల్ స్కూల్ నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జెండా వందనం కార్యక్రమంలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగా రెడ్డి తదనంతరం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించిన ప్రధానో పాధ్యాయులు రాగిణి ఉపాధ్యాయులు. ఈ కార్యక్రమంలో భాగంగా మోడల్ స్కూల్ లో చదువుతున్న 450 మంది విధ్యార్థులకు షూస్, బెల్ట్, ఐడి కార్డులు పంపిణీ చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి. దేశ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన పాండురంగా రెడ్డి విస్మరించజాలని సమర యోధుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా భారతం. నాటి స్వాతంత్ర్య సమరయోధులు కలలుగన్న వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి. ఈ కార్యక్రమంలో యంఆర్‌ఓ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జి.రాగిణి, ఉపాధ్యాయులు, తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి, పిట్టలగూడెం మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, ఉప సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి కుంభం, కునూరి సైదిరెడ్డి, గుండె బోయిన సత్యనారాయణ, బొంగరాల నరేష్, కట్ట మనోహర్, మండలి లింగయ్య యాదవ్, లింగయ్య, కొడుమూరు వెంకటరెడ్డి, షేక్ అబ్దుల్ కరీం, అనుముల కోటేష్, షేక్ ముస్తాఫ, ఇస్రం లింగస్వామి, గజ్జల నాగార్జున రెడ్డి, మోడల్ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




**మునగాల :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మునగాల భాజపా పార్టీ కార్యాల యంలో మండల అధ్యక్షుడు మై లారీశెట్టి నాగేశ్వరరావు జాతీయ జెండా, పార్టీ జెండాలను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరు స్వదేషి వస్తువులను కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు. నరేంద్రమోదీ అండగా ప్రతి భారతీయ పౌరుడు నిలబడాలని, అందుకు స్వదేషి నినాదం శరణ్యమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల, త్యాగాలను స్మరించుకోవాలని, వారి ఆదర్శాలను పాటిస్తూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత నవభారత నిర్మాణంలో ముందుండి భాగస్వాములు కావాలని, భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశంగా తీర్చిదిద్దే దిశగా బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ రణబోధ్ శ్రీనివాస్ రెడ్డి పనస రమేష్ వేముల వీరబాబు రెడ్డిపల్లి సైదులుకిసాన్ మోర్చా అధ్యక్షుడు మండవ సైదులు సుధాకర్ సురేష్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



మునగాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో



మునగాల తాసిల్దార్ కార్యాలయంలో

**మిర్యాలగూడ టౌన్ :** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ





నియోజకవర్గ వ్యాప్తంగా పలు చోట్ల వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మొదట మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌తో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాల యం నందు సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌తో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉత్తమ సేవలు అందించిన పలు శాఖల ఉద్యోగులకు, అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నేటితో మన దేశానికి స్వాతంత్రం వచ్చింది 78 సంవత్సరాలు పూర్తి చేసుకుని 79వ స్వాతంత్ర దినోత్సవం జరుపు కుంటున్న సందర్భంగా మీ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈరోజు మనం స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామంటే దాని వెనకా ల ఎంతోమంది మహనీయుల ప్రాణ త్యాగాలు, పోరాటాలు ఉన్నాయి. కావున వారు మన దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి చేసిన పోరాటం యొక్క ఉద్దేశాలను వారి ఆశయాలను గుర్తుచేసుకుంటూ వారి ఆశయాల సాధనలకు కృషి చేయాల్సిన బాధ్యత మన అందరికీ ఉంది. అప్పుడే వారి త్యాగానికి ఫలితం ఉంటుంది మహాత్మా గాంధీ చెప్పినట్టుగా ఎప్పుడైతే మహిళలు అర్ధరాత్రి ఒంటరిగా తిరుగుతారో అప్పుడే మన ఈ దేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చినట్టు అని అన్నారు. వారి ఆశ సాధనలో మన ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన నుంచి మహిళల కోసం వారి రక్షణ కోసం వారిని ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసేందుకు అనేక సంక్షేమాలు తీసుకుంటూ వారి ఆశయ సాధనలో భాగస్వామ్యులు అవుతు న్నారు. భారత దేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వం మన దేశం అనేక కులాలు, అనేక మతాల కలయిక తో ఉంటుంది. అదేవిధంగా మన మిర్యాలగూడ కూడా వాణిజ్య ప్రాంతం అవడంతో ఇక్కడ అనేక కులాలు, అనేక మతాలు, అనేక ప్రాంతాల వారు నివసిస్తూ ఉంటారు. కావున మనం కూడా బిన్నత్వంలో ఏకత్వంగా ఐకమత్యంగా కలిసి స్వపరిపాలన కొనసాగించినప్పుడే మన నియోజకవర్గానికి సుపరిపాలన అందుతుంది. దేశ భక్తి అంటే సామాజిక బాధ్యత , ప్రతిఒక్కరిలో సామాజిక బాధ్యత ఉండాలని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతిఒక్కరూ బాధ్యతగా భాగస్వామ్యులు కావాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



డిండి, మేజర్‌న్యూస్ : తెలంగాణలో రైతును రాజును చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆ దిషగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్యాడని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం ఆయన డిండి మండల పరిదిలో పర్యటిస్తు, గత వారం రోజులుగా కురుస్తున్న బారి వర్షాల కార్ణంగా డిండి ప్రాజేక్టు పొంగి పోర్లుతున్నందున, నీటి వృదాను అరికట్ట డానికి ప్రాజేక్టు నీటిని పక్కా మండలాలైన చందంపేట, నేరేడిగొమ్ము మండలాల్లోని అనేక చేరువులకు, కుంటలకు డిండి ప్రాజేక్టు నీటిని అందించుటకు కామేపల్లి వద్ద నీటిని విడుదల చేశారు. అనంతరం డిండి ప్రాజేక్టును సందర్శించి అక్కడ గంగమ్మకు పూజలు నిర్వహించారు. తదుపరి మండల కేంద్రంలోని తుల్జ్యాభావాని ఆలయంలో నిర్వహివస్తున్న మొలకల పండుగను తిలకించి ఆలయంలో ప్రత్యేక పూజలు స్తానిక గిరిజనులతో కలిసి నిర్వహించారు. అనంతరం ఇజే గార్డేన్లో జర్గిన వివాహ వేడుల్లో పాల్గోని వదూవరులను ఆశిర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు, ఇటివల కురిషిన వర్షాల వల్ల డిండి ప్రాజేక్టు నిండిందని దానితో పక్క మండలాలకు నీటిని విడుదల చేశామని , రైతులు సకాలంలో పైరులు వేసికొని లబ్ది పొందాలని కోరారు. రైతులకు ప్రజా ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు ఇస్తుందని వాటని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార శ్రీనివాస్, ఎమ్‌పిడిఓ వెంకన్న, రిగేషన్ అదికారులు, సిబ్బంది, మండల బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, గుర్రం రాములు, డిండి ప్రాజేక్టు మాజి చేర్మేన్ రుక్మా రెడ్డి, దేవరకొండ మార్కేట్ కమిటి మాజి వైస్ చేర్మేన్ ముక్కమాల వెంకటయ్య, స్తానిక నాయకులు మశ్చ్య కార్మిక సంఘం చేర్మేన్ మేకల కాశన్న, నాగేశ్వర్ రావు, కలీమ్, ఎదుర్ల విజయ్ కుమార్, శ్రీనివాసులు, వెంకటేవ్, సాలయ్య, సిపిఐ నాయకులు జిల్లా కార్య వర్గ సభ్యులు బుచ్చిరెడ్డి, మండల కార్యదర్శి కనాకాచారి, రైతుల సంఘం నాయకులు మైనోద్దిన్, తదితరులు పాల్గోన్నారు. సందర్శకులతో రద్దిగా మారిన డిండి ప్రాజేక్టు.

# కర్మాగారాల శాఖ సర్కిల్ కార్యాలయంలో ఎగరని జాతీయ జెండా

## కార్యాలయం తలుపులు తెరవని అధికారులు




నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : జిల్లా కేంద్రంలోని కర్మాగారాల శాఖ సర్కిల్ కార్యాలయంలో అధికారులు శుక్రవారం జాతీయ జెండాను ఎగరే యడం మరిచారు. దేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను దేశ నలుమూలల అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల ఎదుట జాతీయ జెండాను ఎగురవేసి జాతీయతా భావాన్ని ఎలుగెత్తి చాటుతారు. దేశంలోని ఏ కార్యాలయం ఎదుట నైనా స్వాతంత్ర దినోత్సవం, గణతంత్ర దినోత్స వం రోజు జాతీయ జెండాను ఎగురవేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటారు. ఇంతటి పవిత్రమైన ఆగస్టు 15 రోజైన కర్మాగారాల శాఖ సర్కిల్ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎగరవేయకుండా కార్యాలయం అధికారులు, సిబ్బంది పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. మరీ దారుణమేంటంటే శుక్రవారం సెలవు దినంగా పరిగణించారో ఏమో, పరిశ్రమల శాఖ సర్కిల్ కార్యాలయం తలుపులను తెరవకపోవడం గమనార్హం. జాతీయ పతాకం ఎగరవేయడంలో నిర్లక్ష్యం వహించిన కార్యాలయ సిబ్బందిపై కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలన్న పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# డిసిసిబిల పాలకవర్గ పదవి కాలం మరో 6 నెలలు పొడగింపు

## రెండోసారి పొడగించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు

## డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : డిసిసిబిల, ఎన్‌డిసిఎంఎస్, పిఎసిఎస్‌ల పాలక వర్గ పదవి కాలాన్ని ప్రభుత్వం వరుసగా రెండోసారి ఆరు నెలలు పొడిగించింది. డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి పాలకవర్గ పదవీ కాలాన్ని పొడిగించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మాజీ మంత్రి జానారెడ్డి, ఎంపీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో డిసిసిబి తోపాటు, 107 పిఎసిఎస్‌లు, ఎన్ డి సిఎంఎస్‌ల పాలకవర్గ సభ్యులు రెండోసారి ప్రభుత్వం ఆరు నెలలు తొలగించడంతో వర్షం వ్యక్తం చేస్తున్నారు. 2026 ఫిబ్రవరి 14 వరకు పదవులలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో3 వేల 200 కోట్ల టర్నోవర్ ఉన్న బ్యాంకు ను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు 2026 లో 4 వేద కోట్ల టర్నోవర్ కు తీసుకెళ్తామన్నారు. పాలకమండలి సభ్యులు, అధికారుల సహకారంతో తెలంగాణ రాష్ట్రంలోనే నల్లగొండ బ్యాంక్ రెండవ స్థానంలో నిలిచిందన్నారు. 45 కోట్ల ఆదాయం నుంచి 75 కోట్లకు పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. రైతులకు మేలు చేసేందుకు పంట రుణాలు 50 కోట్లు విడుదల చేశామన్నారు. ఇంకా 50 నుండి 100 కోట్ల వరకు రుణాలు ఇచ్చేందుకు ముందుకెళ్తాం అన్నారు. రైతుల కొరకు మరిన్ని పథకాలు చేపడతాం. ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - డీఎంహెచ్ఓ చంద్రశేఖర్

మునగాల, మేజర్‌న్యూస్ : ప్రాథమిక ఆరోగ్యకేంద్రం రేపాల పరిధిలోని కలకోవ గ్రామంని శుక్రవారం పరిశీలించిన డిఎంహెచ్ఓ చంద్రశేఖర్, భారీవర్షాల కారణం గా వైద్య సిబ్బంది ముందస్తుగా జ్వర పీడీతులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఏడుగురికి డెంగ్యూ జ్వరం వచ్చినవి, డీఎంహెచ్ఓ చంద్రశేఖర్ జ్వర పీడుతుల గృహాలను సందర్శించి జాగ్రత్తలు చెప్పారు. గ్రామపంచాయతీ సిబ్బందితో బ్లీచింగ్ పొడర్ చల్లించడం జరిగింది. అలాగే దోమల నివారణకు టెమీపాస్, ఫాగింగ్ స్ప్రేయింగ్, పైరేత్రం ద్వారా శానిటేషన్ చేశారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటిపరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలి పారు. పూలకుండీలు, డ్రమ్ములు, టైర్లు, కొబ్బరి బొండాలు, చెత్తను తొలగించాలి. గాబులలో నీటి నిల్వలు లేకుండా వారానికి ఒక్క సారి శుభ్రపరచుకొని దోమల వ్యాప్తిని నీవారించాలని తెలిపారు. దోమ తెరలువాడాలి, సాయంత్రం 6గంటలకు దోమలు ఇంట్లోకి రాకుండా తలుపులు కిటికీలు వేసుకో వాలి అని తెలిపారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, బోధకాలు వ్యాధుల, నుండి విముక్తి పొందా లనీ తెలియజేశారు. డీ.ఎం.హెచ్.ఓ. చంద్రశేఖర్, ఫీవర్ సర్వేను, వైద్య శిబిరాన్ని పరిశీలించి, జ్వరపీడితులను పరామర్శించి జాగ్రత్తలు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీ.ఎం. హెచ్.ఓ.జయమనోహరి, ఎంపీడీవో రమేష్ దీనధయాళ్, వైద్యాధికారి వినయ్ కుమార్, ఆశవర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరం గా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణల తో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాం సులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరిం చుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 29,57,446.

# జిల్లా ఉత్తమ మున్సిపల్ కమిషనర్‌గా అవార్డు అందుకున్న శ్రీనివాస్‌రెడ్డి




హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : జిల్లా ఉత్తమ మున్సిపల్ కమిషనర్‌గా హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి ఎంపిక కావడం జరిగింది. కాగా శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి ప్రంశసాపత్రం అవార్డును రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డికి పలువురు అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు అభినందనలు తెలియజేశారు.

# క్రీడలలో మహిళలకు అవకాశాలు కల్పించాలి

## ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రతి క్రీడారంగంలో మహిళలకు ఎక్కువ అవకాశాలు కల్పించాలని అందుకు తాను ఎంతైనా ప్రోత్సహిస్తానని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జయవరపు పరమేశ్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీమన్నారాయణ కాలనీలో జరిగిన షటిల్ పోటీలలో గెలుపొందిన విజేతలకు సాయినేహ నిలయం వద్ద శుక్రవారం జరిగిన జాతీయ జెండా ఆవిష్క రణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ పురుషులతోపాటు స్త్రీలు అన్ని రంగాలలో ముందుంటున్నారని, క్రీడల్లోనూ ఎక్కువ శాతం వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. అలా ప్రోత్సహించే వారిని తాను ప్రోత్సహిస్తానని అన్నారు. అనంతరం షటిల్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పారా సీతయ్య తోపాటు పలువురు పట్టణ నాయకులు అధికా రులు 21వ వార్డుకు చెందిన అన్ని పార్టీల నాయకులు, విశ్రాంత ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు. షటిల్ పోటీల్లో మొదటి బహుమతిని శేఖర్,తూమాటి సురేష్ రెడ్డి, రెండో బహుమతి అశోక్ గౌడ్, కుర్రి అచ్చయ్య మూడవ బహుమతిని ప్రతాపరెడ్డి, జయవరపు నరేందర్‌లు గెలుచుకున్నారు. మొదటి బహుమతికి కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, రెండవ బహుమతికి ఇర్ల సాగర్ రెడ్డి, మూడో బహుమతికి సూర్యంలు సహకరించారు.